క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

కనిగిరి రూరల్: స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఐదుగురికి మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, ఏపీ ఎంసీ సభ్యుడు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల అందజేత

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని వేర్వేరు పాఠశాలల్లో మంగళవారం జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులకు ప్రోత్సాహక నగదు, పాఠశాలకు వాటర్ కూలర్‌ను దాతలు అందజేశారు. నాగులవరం జెడ్పీహెచ్‌ఎస్‌లో గత ఏడాది 10వ తరగతిలో మండలంలో ద్వితీయస్థానం సాధించిన యడవల్లి భానుశ్రీకి పీఎంసీ చైర్మన్ వెంకటనారాయణ రూ.10 వేలు, చింతపూడు సర్పంచ్ కుటుంబసభ్యులు ముప్పాళ్ల వసంతకుమార్‌రాజు సమకూర్చిన రూ..35 వేలను పాఠశాలలో 500 పైగా మార్కులు సాధించిన ఏడుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేల వంతున అందజేశారు. ఆర్‌కేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు దాతలు చల్లా పెదమాల్యాద్రి, చినమాల్యాద్రి, వెంకటేశ్వర్లు రూ.10 వేలతో సమకూర్చిన వాటర్‌ఫ్రిజ్‌ను హెచ్ఎంకు అందజేశారు.

దుస్తుల పంపిణీ



దుస్తులు అందచేస్తున్న ఏఎంసీ చైర్మన్ సరితా ప్రసాద్‌రెడ్డి

కనిగిరి రూరల్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం స్థానిక మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏఎంసీ కార్యాలయ సిబ్బందికి చైర్మన్ సరితా ప్రసాద్‌రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

వెలిగండ్ల: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని మంగళవారం అరెస్టు చేశారు. ఎక్సైజ్ సీఐ జలీల్‌ఖాన్ సమాచారం మేరకు..మొగళ్లూరుపల్లి గ్రామానికి చెందిన రవీంద్ర రాజు తన దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా గమనించి అరెస్టు చేసి 24 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

హనుమంతునిపాడు: స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా ఫ్లోరోసిస్ వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం నుంచి వచ్చిన 28 వీల్ సైకిళ్లను ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడి అందచేశారు. అనంతరం బెస్ట్ ఏఎస్ఎంగా వచ్చిన ఎంఎంపీ మనోరంజిని శాలువాతో సన్మానించి అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో గత ఏడాది పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కేవీరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు అందజేశారు.

ఈదా వెంకటరెడ్డికి బాలినేని పరామర్శ



ఈదా వెంకటరెడ్డితో మాట్లాడుతున్న బాలినేని

టంగుటూరు: కొణిజేడు మాజీ ఎంపీటీసీ, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు ఈదా వెంకటరెడ్డిని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన వెంకటరెడ్డి ఒంగోలులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎంపీటీసీ బుర్రా అంకరాజు, సర్పంచి గుంజి వెంకయ్య, తదితరులు ఉన్నారు.

మహనీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

కనిగిరి రూరల్: ఎందరో మహనీయుల త్యాగమే నేటి స్వాతంత్ర్య ఫలాలని ఎమ్మెల్యే, ఆచార్య ఎన్జీ రంగా యూనివర్శిటీ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. సాతంత్ర్య దినోత్స వేడుకలు మంగళవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ భవన్, ప్రభుత్వ ఆస్పత్రి, మున్సిపల్, ఆర్డీఓ, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం, కనిగిరి హెచ్ఎంపాడు పోలీస్‌స్టేషన్లలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆవిష్కరించారు. తొలుత ఎమ్మెల్యే బుర్రా స్వాతంత్ర్య సమర యోధులు, జాతీయ నాయకుల చిత్రపటాలకు, విగ్రహాలకు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల త్యాగ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు ఉదయించే సూర్యులని, ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్ కల్పించాలనే ఉన్నత ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏపీఎంసీ సభ్యులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణా, సీహెచ్ సాల్మన్‌రాజు, వైస్ చైర్మన్ మాణిక్యరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, సయ్యద్ రిజ్వానా ఖాలక్, వేల్పుల వెంకటేశ్వర్లు, శ్రీరాం సతీష్, దాసరి మురళీ, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు, ఖాజా,లింకన్, మీరావలి, కంటు గురవయ్య, నాగూర్‌బీ, భారతీ, డాక్టర్ రసూల్, మాలీ, మన్సూర్, ఎస్ఎస్ రసూల్, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, శ్రీహరిరెడ్డి, సీహెచ్ కిషోర్, బొట్టు శ్రీను, చెరుకూరి చిన కాశయ్య, ఆర్డీఓ టి.అజయ్‌కుమార్, తహసీల్దార్ యు పుల్లారావు, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, సీఐ శివరామకృష్ణారెడ్డి, కనిగిరి, హెచ్ఎంపాడు ఎస్సైలు దాసరి ప్రసాద్, శివ నాగరాజు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం, మెప్మా టీఎంసీ రఘు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చైతన్య స్కూల్ విద్యార్థులు నిర్వహించిన 300 అడుగుల జాతీయ జెండా ర్యాలీని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు.స్థానిక జెడ్పీటీసీ కార్యాలయం, ఏరువారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దమ్ము వెంకటయ్య, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ బీ వెంకటరెడ్డి, హెచ్ఎం ముంతాజ్, నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: స్థానిక మండల పరిషత్, రెవెన్యూ, ఎమ్మార్సీ, పోలీస్‌స్టేషన్, ఐసీడీఎస్, వ్యవసాయ శాఖ, విద్యుత్ సబ్‌స్టేషన్, సింగిల్‌విండో, పశు వైద్యశాల, సచివాలయాలు, ప్రభుత్వ, ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. అనంతరం జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంపీడీఓ టి.సుకుమార్, తహసీల్దార్ చిలకల నాగార్జునరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి, ఎస్సై మహేష్‌కుమార్, వైస్ ఎంపీపీ తాతపూడి మేరిపుష్ప, ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కె పద్మావతి, ఎంఈఓలు దాసు ప్రసాద్,దేవిరెడ్డి రామిరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, మండల నాయకులుపాల్గొన్నారు.

పామూరు: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం, ఆల్ఫా స్కూల్లో ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ కార్యాలయంవద్ద జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు సెంట్రింగ్‌చాంద్‌బాషా, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఆవుల సురేష్, సర్కిల్ కార్యాలయంలో సీఐ కె.శ్రీనివాసరావు, పోలీస్‌స్టేషన్‌లో కె.సురేష్, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, పామూరు మేజర్ పంచాయతీలో సర్పంచ్ రాగమ్మ, యాదాల వెంకట సాయికిరణ్‌లు జెండాను ఆవిష్కరించారు. ఈ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, డీటీ మల్లికార్జుననాయుడు, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ రాంబాబు, ఏఈ ఎల్లంరాజు, ఏపీఓ మాల్యాద్రి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయం, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ పెరుగు సుబ్బరామయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పి.అనిల్‌కుమార్, వైద్యశాలలో డాక్టర్ సందిరెడ్డి మురళిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ, మండల పరిషత్, వ్యవసాయ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండాను ఎగురవేశారు. కదిరిబాబూరావు విద్యాసంస్థలో సీపీ కదిరి పార్థసారది జెండా ఎగురవేశారు. ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, ఏపీఓ వాక్యవతి, సచివాలయాల మండల అధ్యక్షుడు బైరెడ్డి తిరుపతిరెడ్డి, పి.రత్తయ్య, పాములపాటి నరసయ్య పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్, వెలుగు, ప్రభుత్వాసుపత్రి, సచివాలయంలో ఎంపీపీ గాయం సావిత్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్ హరిబాబు, ఎమ్మార్సీలో ఎంఈఓ జి.పెద్దిరాజు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పోటీల్లో విజేతలైన వారికి ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి బహుమతులు అందజేశారు. ఉత్తమ సేవలందించిన ఏఎస్ఎం ఎంఎంపీ మనోరంజినిని సన్మానించారు. ఎంపీడీఓ జీవీ క్రిష్ణారావు, ఎంపీటీసీ సభ్యులు ఉడుముల వెంకటసుబ్బారెడ్డి, డాక్టర్ ప్రతాపురెడ్డి, డాక్టర్ సందీప్, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, సీహెచ్ఓ కేవీ చెన్నయ్య, ఏపీఎం నారాయణ, ఏపీఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అత్యాల జపన్య, రెవెన్యూ కార్యాలయంలో ప్రవీణ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో రైటర్ చెన్నకేశవులు, పెదయిర్లపాడు, పీసీపల్లి జెడ్పీహైస్కూల్‌లో జెడ్పీటీసీ లక్ష్మీకాంతం, ఓకేరెడ్డి జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్, పత్తి వెంకటేశ్వరరెడ్డి, కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, సర్పంచ్ మరియమ్మ, ఎంపీటీసీ మరియమ్మ, చెరుకూరి స్వప్నకుమారి తదితరులు ఉన్నారు.

కనిగిరి రూరల్: రాజ్యాంగంలో పొందుపర్చిన ఉన్నత విలువలు విద్యార్థి దశ నుంచే పెంపొందించాలని కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్‌చంద్ర అన్నారు. స్థానిక కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జడ్జి భరత్‌చంద్ర జాతీయజెండాను ఎగురవేశారు. కనిగిరి బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో డాక్టర్ గురుబ్రహ్మం జెండాను ఆవిష్కరించారు. సంఘ అధ్యక్షుడు టి.పెద్దిరెడ్డి, నాయకులు జి.నాగభూషణం, బీవీ చెన్నయ్య, జీఎం విక్టర్, కె.నాగిరెడ్డి, ఎం నాగిరెడ్డి, సీహెచ్ శివరామిరెడ్డి, ఎం వెంకటేశ్వరరెడ్డి, కరీముల్లా, జీవీ నర్సింహరావు, రామశాస్త్రి, శేషయ్య పాల్గొన్నారు.



వైఎస్సార్ భవన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, పక్కన నాయకులు



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



జాతీయ నాయకుల వేషధారణ విద్యార్థులతో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



వెలిగండ్లలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



పామూరులో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నేతలు



సీఎస్‌పురంలో జెండావందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు, నాయకులు



మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు



జెండా ఆవిష్కరిస్తున్న జడ్జి భరత్‌చంద్ర



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు



పీసీపల్లిలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ అత్యాల జపన్య, ఇతర నేతలు, అధికారులు

దేశభక్తి, సోదరభావంతో మెలగాలి



కలికవాయ ప్రాథమిక పాఠశాలలో జెండా వందనం కార్యక్రమంలో వరికూటి



అలకూరపాడులో 300 జాతీయ జెండాతో విద్యార్థులు ర్యాలీ



మద్రిపూడిలో జాతీయ జండానే ఎగురవేస్తున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి



మద్రిపూడి: 250 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

సింగరాయకొండ: విద్యార్థులు దేశభక్తి, సోదర భావంతో మెలుగుతూ భవిష్యత్‌కు బంగారుబాట వేసుకోవాలని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సూచించారు. మండలంలోని కలికవాయ జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గ్రామ సచివాలయంలో మంగళవారం ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం 70 అడుగుల జాతీయ జెండాతో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ పాల్గొన్నారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామ సచివాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికురాలితో జెండా ఆవిష్కరణ చేయించారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, ఎంపీటీసీ ఉలిచి అరుణ, హెచ్ఎం ఎన్.సురేంద్ర, పీఎంసీ చైర్మన్ వేణుగోపాలరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, జి శ్రీహరిరెడ్డి, చిడిపోతు కృష్ణారెడ్డి పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఉష, సర్కిల్ కార్యాలయంలో సీఐ దాచేపల్లి రంగనాథ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై టి.శ్రీరామ్ జెండా ఆవిష్కరించారు.

కొండపి: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పి.నరసింగరావు, సర్కిల్ కార్యాలయంలో సీఐ పాండురంగారావు, ఎస్సై వైవీ రమణయ్య, పొగాకు బోర్డులో వేలం కేంద్రం అధికారి ఎస్ రామారావు జాతీయ జెండా ఎగురవేశారు. పెట్లూరులో సహజానంద హైస్కూల్ విద్యార్థులు 100 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. వెన్నూరు జెడ్పీ హైస్కూల్లో చదువులో రాణిస్తున్న విద్యార్థులకు ప్రముఖ పారిశ్రామికవేత్త పోతినేని హరిప్రసాద్ తనయుడు సిద్ధార్థ రూ.1.50 లక్షల నగదు బహుమతులు అందించారు. దాతను హెచ్ఎం డి.భారతి అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజలి, విద్యా కమిటీ చైర్మన్ నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు చక్కిరాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మద్రిపూడి: స్థానిక మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. విద్యుత్ కార్యాలయంలో ఏఈ రామకృష్ణారెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ వెంకటేష్, గీతాంజలి స్కూల్లో ఎంఈఓ ఎంవీ రంగయ్య తిరంగా ఎగురవేశారు. మద్రిపూడి ఎంపీడీఓ కార్యాలయం నుంచి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు 250 అడుగుల పొడవైన జెండాతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కృష్ణారావు, ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఏపీఓ రాంబాబు, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు మాదిరెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, సర్పంచ్ కె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యన్నారయణ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కె.జలజాక్షి, ఏఓ.పి.రామకృష్ణ, ఎపిఓ కె.నాగరాజు, వైస్ ఎంపీపీ పులి బిక్షాలు పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.ఉషారాణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వి.శ్రీనివాసరావు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ డోలా శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు.

టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సంజీవరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రత్నజ్యోతి, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, పొగాకు వేలం కేంద్రంలో శ్రీనివాసరావు, పోలీసు స్టేషన్‌లో ఎస్సై ఖాదర్‌బాషా జెండా ఎగరవేశారు. జమ్ములపాలెం ఉన్నత పాఠశాలలో సర్పంచి రావూరి స్నేహ బహుమతులు అందించారు. ఆలకూరపాడులో హైస్కూల్ విద్యార్థులు 300 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు సూదన గుంట వెంకటస్వామి పాల్గొన్నారు.



జరుగుమల్లి లో జండా వందనం చేస్తున్న ఎంపీపీ బెల్లం నిర్మల



టంగుటూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న హరిబాబు


వైస్ చైర్మన్‌కు ప్రశంసాపత్రం



ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న వైస్ చైర్మన్ పులి శాంతి

కనిగిరి రూరల్: స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఒంగోలు జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున చేతుల మీదుగా కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కనిగిరి మున్సిపాలిటీ తరఫున జగనన్న స్వచ్ఛ సంకల్పం, క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తలను ఎలా వేరు చేయాలనే దానిపై ప్రదర్శనను ఏర్పాటు చేసి, నమూనాల ద్వార పులి శాంతి వివరించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్, క్లీన్ కనిగిరి దిశగా అడుగులు వేస్తున్నందుకు మంత్రి మేరుగ నాగార్జున పులి శాంతికి ప్రశంసాప్రతాన్ని అందించి అభినందించారు.

అక్రమ మద్యం పట్టివేత



కొండపి: స్థానిక అనకర్లపూడి రోడ్డులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కె.శ్రీనివాసరావు నుంచి 13 బాటిళ్లు, కె.ఉప్పలపాడులో బండి అయ్యన్న నుంచి 79 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వైవీ రమణయ్య మంగళవారం తెలిపారు. నిందితులపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు

మద్రిపూడి/జరుగుమల్లి/టంగుటూరు/సింగరాయకొండ: విధి నిర్వహణలో ప్రతిభ చూపిన అధికారులకు మంగళవారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగ నాగార్జున, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, డీపీఓ నారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారుల చేతులమీదుగా అవార్డులు అందజేశారు.

మద్రిపూడి మండల పరిషత్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ షేక్ నాగూర్‌వలి, జరుగుమల్లి ఎంఈఓ నాగేంద్రవదన్, ఈఓపీఆర్డీ అంజలీదేవి, నర్సింగోలు సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ సుబ్బారావు, అలాగే టంగుటూరు ఏపీఎం హనుమంతురావు, సింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజ అవార్డులు అందుకున్నారు.

సీఎస్‌పురం (పామూరు): ఉత్తమ సేవలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలువురు అధికారులు అవార్డులు అందుకున్నారు. జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి మేరుగ నాగార్జున, కలెక్టర్ ఎ.దినేష్‌కుమార్, ఎస్పీ మలికాగర్గ్‌ల చేతులమీదుగా ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ, డీపీఓ నారాయణరెడ్డి చేతుల మీదుగా కోవిలంపాడు సర్పంచ్ షేక్.ఖాదర్‌బీబుజ్జి, డీఆర్‌డీఏ పీడీ రవికుమార్ చేతులమీదుగా ఏపీయం గంటా విద్యాసాగర్‌లు ప్రశంసా పత్రాలు అదుకున్నారు.

వెలిగండ్ల: ఎంపీడీఓ తాతపూడి సుకుమార్ ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందుకున్నారు.



మంత్రి మేరుగు నాగార్జున చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఎస్‌కే నాగూర్‌వలి, ఎంఈఓ నాగేంద్ర వదన్, ఏపీఎం హనుమంతురావు



అవార్డు అందుకుంటున్న సీఎస్‌పురం ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ, కోవిలంపాడు సర్పంచ్ షేక్.ఖాదర్‌బీబుజ్జి , అవార్డు అందుకుంటున్న సీఎస్‌పురం ఏపీఎం గంటా విద్యాసాగర్